# టిట్ ఫర్ టాట్

స్వర్ణ సుధాకర్

ఆ భర్త రాకకై ఎదురుచూస్తూ... ఏ చిన్న శబ్దమైనా అదిగో వచ్చేశారనుకుంటూ, చిరునవ్వుల సిరిమల్లెలు మోమున వెల్లి విరియగా ఆనందంగా తలుపులు తెరచి. దుమ్మురేపుకుంటూ పోయే వాహనాలను చూసి... నిరాశగా నిట్టూర్చి... నీరసంగా వెనుతిరగడం ఎన్నోసారో లెక్కపెట్టి వెక్కిరించడానికి మరో ప్రాణి లేదా ఇంటిలో.

మధ్యాహ్నం నిదురైనా పోకుండా గుమ్మాలు త్వరత్వరగా ఊడ్చి... సామానంతా శుభ్రంచేసి... ఇల్లంతా చక్కబెట్టి, వంట త్వరగా ముగించి, అందంగా తయారై కూర్చున్న ఆమెలో... టైం గడిచేకొద్దీ... క్రొత్త సినిమా టికెట్లు దొరకవేమోనన్న బాధ ఒక వంక... అలవాటుగా ఆలస్యంగా వచ్చే భర్త తీరికగా వచ్చి... ప్రోగ్రాం కాస్తా కాన్సిల్ చేస్తే... బంగారంలాంటి ఖరీదైన చీర ఇంట్లో కట్టి నలిపేసినందుకు దిగులు మరోవంక తొంగి చూస్తున్నాయి.

భర్త సమయంగా వస్తాడో... రాడోనన్న టెన్షన్ పెరిగిపోతుంది ఆమె మనసులో...

ఉదయం జరిగిన సంఘటన ఆమె మదిలో మెదిలింది. లేవగానే తన చెక్కిలిపై ఓ చక్కని ముద్దు పడేసి... 'సాయంత్రం త్వరగా వస్తా. సినిమాకి వెళ్దాం.

**ఆమె ఎంత కోపంలో ఉన్నా ఆర్తిగా అతను అర్థించేసరికి ఆమె కోపం కాస్తా ఎగిరిపోతుంది. ప్రియాంక పొంగి పొర్లుతున్న కోపాన్ని దిగమింగి 'నీ వంటి మగమహారాజే మగడే ఐతే, నా వంటి కాంతామణికీ తిప్పలే తప్పవులే'**

నేను వచ్చేటప్పటికి రెడీగా ఉండాలి సుమా...' అని అడగకనే వరం ప్రసాదించిన అయ్యన్ను చూసి... మురిసి... మైమరచి... వెంటనే ముద్దును వడ్డీతో సహా వాపస్ ఇచ్చేసి... ఒక్క ఉదుటున వంటింట్లోకి నడచి... ఎన్ని రోజులైందో సినిమా చూసి... మళ్ళీ ఇన్నాళ్ళకు ...కు తానై చెప్పాడు కనుక మాట తప్పడన్న ఆశ ...తో మెదలగా ఉత్సాహంగా పనిలో పడింది. 'ప్చ్!' ...తనకు బుద్ధి ఉండే కదా? ఇలా చేయడం ...రి కాకపోయినా... ప్రతిసారీ పిచ్చిగా ...వుతుంది.'

...శలు రేపి... నిరాశ పరచొద్దండీ' అని తానంటే తేలికగా నవ్వేస్తాడు విభాత్.

"సిల్లీగర్ల్! ఆ ఫ్రైల్... అనుకున్న రోజు సినిమాకు వెళ్ళకపోతేనే నిరాశపడాలా?

నాన్సెన్స్... ఆహా... సీ... మై స్వీట్ హార్ట్. దిసీజ్ లైఫ్. అసలు జీవితానికి అర్థం ఏమిటో తెలుసా? కాసింత ఆశ... కొండంత నిరాశ కలబోస్తేనే జీవితం. నీకింకా అనుభవంలోకి రాలేదు. ఎందుకో నే చెప్పనా?" అంటూ కళ్ళలో కళ్ళు కలిపి... చూపులతో చూపులు జతచేసి... అనురాగపు చిరుజల్లులతో అణువణువూ తడిపేస్తూ...

"అమ్మ ఒడిలోంచి బడిలోకి... ఆ బడిలోంచి కాలేజీ గేట్లోకి నడచి... అలా అలా... కాలేజీ గేట్లోంచి ఇలా ఇలా నా ఎదవాకిటిలోకి ఎగిరొచ్చేశావు" అంటూ మెత్తగా గుండెలకు హత్తుకుంటే నిరాశంతా మాయమై... సినిమా చూడాలన్న కోర్కె దూరమై మత్తుగా అతనిపై వాలిపోతే... తన చెవి దగ్గరగా పెదాలను చేర్చి...

"ప్రియా... లైఫ్ ఈజ్ మిక్స్‌డ్ విత్ ఎ లిటిల్ ప్లెజర్ అండ్ ఎ ప్లెంటీ ఆఫ్ సారోస్ యూనో మై డార్లింగ్" అంటూ గుసగుసగా చెప్తాడు.

ఆ మాటలతో తన మూడ్ పాడై అతనిని దూరంగా నెట్టేస్తే హాయిగా నవ్వి...! మళ్ళీ చెంతకు జేరి "సో... మై హనీ... ఈరోజు కాకపోతే రేపు... రేపు తప్పితే మరో రోజు... ఒకవేళ అనుకోని అవాంతర మేర్పడి ఆ సినిమా చూడలేక పోయామే అనుకో... ఏం పోయింది చెప్పు...? వచ్చిన ప్రతి సినిమా చూస్తున్నామా?

అసలు సినిమా చూడకపోతే వచ్చే నష్టం కంటే లాభాలే ఎక్కువ.

ఎలాగంటే...

పర్స్ బరువూ తగ్గదు.

బండిలో పెట్రోలూ మిగిలిపోతుంది.

నువ్వు చాలా మారాలి ప్రియా. ఇలా నాకోసం ఎదురు చూపులు చూస్తూ... ఉహూ! నాకేం నచ్చలేదు. నెల జీతమంతా తెచ్చి నీ చేతిలో పోసి 'ఈ సంసార సామ్రాజ్యానికి నీవే మహారాణి'వి అంటూ నా పట్టులను కూడ నీముందే చేయి చాస్తున్నానే! ఇంతకంటే అదృష్టం ఏముంటుంది. నువ్వు కూడా మా కొలీగ్స్ భార్యల్లా హాయిగా ఫ్రీబర్డ్‌లా అందరితో కలవడం నేర్చుకో. ఆ భాస్కర్ మిసెస్‌ని చూసేవుగా. మేం ఎదురుగా వుంటే మాతో పాటు తనూ కూర్చుని చక్కని కంపెనీ ఇస్తుంది. ఆ ఏ కట్టూ... బొట్టూ... మాటా... నువ్వూ అలా మారాలి. ఇంతలా చెబుతున్నా నా మాటలను లెక్కచేయవే? ఎలా చావాలి నీతో" అంటూ...

ఓహ్. వద్దు... మాటల గారడీలో... చేష్టల పేరడీలో... తనను మంత్రించే అతను... ఆ తలపు లతో అలసిన ఆమె కన్నులు బాధగా వాలాయి.

చెక్కిళ్ళ ఫలకాలపై ముత్యాల ముగ్గులు మెరిశాయి.

పర్మిషన్ లేకుండా బయటికొచ్చిన కన్నీటిని మెత్తగా అద్దుకొని అలాగే మళ్ళీ ఆలోచనల్లోకి జారిపోయిందామె.

ప్రాణి ఎప్పుడైనా పేరెంట్స్‌కి కార్డ్స్ రాయడానికే తన ఏకాంతం ఉపయోగపడుతుంది.

తను పుట్టి పెరిగింది పల్లెలోనే కావొచ్చు... కానీ తను చదువుకొంది.

ఆ చదువునేర్పిన సంస్కారముంది.

...దం చేసుకోగల మనసుంది.

కష్టం కలిగినా భరించగల ఓర్పూ, నేర్పూ కూడా ఉన్నాయి.

కానీ... మరీ ఇలానా...?

ఫ్రెండ్స్ బలవంతంపై తప్పలేదంటూ ప్రతిరోజూ పేకాటే...?

ఓ పండగా, పబ్బం అని కూడా లేకుండా ఆలస్యంగావచ్చి...

జేబుల నింపుకొచ్చిన రోజు... అలిగి పడుకున్న తన చెంపపేరి ముద్దుల మందారాలతో అభిషేకిస్తూ...

'ఆనాడు ద్వాపరయుగంలో ఆ ద్రౌపదివే ధర్మరాజుకు పర్మిషనిచ్చింది.

ఈ కలియుగంలో ఇలవై ఒకటవ శతాబ్దాంతంలో నీ కెందుకే అభ్యంతరం నా ముద్దుల పెళ్ళామా' అంటూ పురాణాలు వల్లించడం...

లేదా...

జేబులు ఖాళీ చేసుకొచ్చిన రోజు ఆ కోపాన్నంతా ఎలా చూపించాలో తెలియక... అన్నాన్ని... అయ్యా... ...యా కెలికి మధ్యలోనే కంచంలో చేతులు కడిగేసుకొని... పోవడం చాల కామన్ ఐపోయింది.


అంతేకాని... భార్యకూడా తనలాంటి మనిషేనని... ...సినిమాలకు... షికార్లకు వెళ్ళాలన్న ఆశ ...న్న కోర్కెలు కూడా ఆమె మొహం చాచి ఉంటవని... ...ం చెయ్యరేం?

...టకు ముందు పరాయి స్త్రీలతో తనను కంపేర్ ...స్తూ ఉప్పడం అలవాటైంది.

...ఏ కొత్తలో కొన్నాళ్ళు చాల మంచిగానే వున్నా...

...గా ఇంటికి రావడం... ఎప్పు ఎప్పు ...సుల్లో తనకు సాయంచేయడం... ఏమి లోపమున్నదు





బయటకు తీసుకు వెళ్తుండడం... ఎంత బాగా ఉండేవాడనీ... ఎన్ని కబుర్లు చేప్పేవాడనీ...

"ప్రియా! మనం ఇప్పటినుంచీ పొదుపుచేసి పిల్లలు పుట్టకముందే ఫ్రిజ్..., టీ.వీ..., ఎయిర్ కూలర్ కొనాలి" అని అతనంటే అతని ముందు చూపుకి మనసులోనే బోలెడు సంతోషపడి పోయి... నెలనెలా ఇంత కూడబెట్టింది.

తీరాచూస్తే ఇంకేముంది... ఆ భాస్కర్ ఏనాడైతే ఈవూరు ట్రాన్స్‌ఫరై వచ్చాడో అప్పటినుంచీ తమ బతుక్కి గ్రహణం పట్టుకుంది.

ఒకరికి ఇద్దరు... ఇద్దరకో నలుగురూ పోగై మొత్తానికి ప్రతిరోజూ పేకాట ఆడటం మొదలెట్టారు.

మొదట్లో తనూ పెద్ద అభ్యంతరం చెప్పలేదు. నిజం చెప్పొద్దూ 'వదినా! వదినా' అంటూ వాళ్ళంతా పిలుస్తుంటే ఆనందంగానే ఉండేది కాని నెమ్మది నెమ్మదిగా ముక్కల ప్రక్కన సీసాలు కూడా చేరడం... అసందర్భ ప్రేలాపనలూ... చూపులతోనే తన అణువ అణువూ పరీక్షించడం భరించలేక భర్తకు కచ్చితంగా చెప్పేసింది ఇక ఆ మేళాన్ని ఇంటికి తీసుకురావొద్దని.

ఏమనుకున్నాడో ఏమో అప్పటినించి ఇంటికి తీసుకురావడం లేదు కానీ, మాటిమాటి మాటలు అంటూనే ఉన్నాడు తనది మరీ 'నేరో మైండ్' అని.

'తన ఫ్రెండ్స్ భార్యలంతా సరదాగా కలిసి పోతారంట. తను మాత్రం జన్మలో అలా మారలేదు!'

ప్చ్! మంచిగా చెప్పిచెప్పి విసుగొచ్చింది. ఏదో ఒక ఉపాయం ఆలోచించాలనుకుంటూనే నిద్రలోకి జారిపోయిందామె.

అర్ధరాత్రికి ఐదు నిమిషాలు ముందుగా వచ్చి... భార్యామణి ముభావాన్ని గమనించనట్లు...

"ప్లీజ్ ప్రియాంకా! చాల ఆకలిగా వుంది. అన్నం పెట్టవూ" అన్న దీనాలాపనకు ఆమె మనసు కరిగింది.

ప్రియాంక బలహీనతను బాగా స్టడీ చేసిన విభాత్ గురి చూసి సూటిగా కొట్టే ఓ చక్కని బాణం. ప్రేమ బాణమది.

ఆమె ఎంత కోపంలో ఉన్నా ఆర్తిగా అతను అర్థించేసరికి ఆమె కోపం కాస్తా ఎగిరిపోతుంది.

అలవాటుగానే ప్రియాంక పొంగి పొర్లుతున్న కోపాన్ని దిగమింగి 'నీ వంటి మగ మహారాజే మగడే ఐతే, నావంటి కాంతామణికీ తిప్పలే తప్పవులే' అని స్వగతంగా పాడుకుంటూ లేచి, అన్నీ టేబుల్‌పై సర్దింది.

విఖాత్ ఆనందంగా విజిల్ వేసి ఆమె దగ్గరగా చేరి, సున్నితంగా ఆమె చేయందుకొని, 'ప్లీజ్ నీ చేత్తో ఒక్క ముద్ద' అంటూ అనురాగాన్నంతా మాపుల్లో రంగరించి మాసేసరికి... అమాంతం ఐసైపోయి లోలోపల మురిసి పోతూ...

'పోనీలే... ఇదొక్క వీక్‌నెస్. నెమ్మది నెమ్మదిగా మార్చాలి. అంతవరకూ తనే కొంచెం ఎడ్జస్ట్ ఐతే పోయె కదూ ? ఇంకా నయం చాల మంది మగవాళ్ళ కంటే ఎన్నో రెట్లు నయం' అనుకొని మనసుకు సర్దిచెప్పుకొని... మామూలుగా ఐపోయింది.

రోజులు గడుస్తున్నాయి.

అతనిలో ఆమె ఆశించిన మార్పు రాలేదు సరికదా అలవాటు దురలవాటై ఆమె పాలిట శాపంగా మారింది. పురాణకాలం కాదు... మాకూ సమాన హక్కులూ... సమానావకాశాలూ అంటూ వేదికలెక్కి వాదన చేసే స్త్రీ ఈనాడు అలనాటి అబలల్లా ఏడుస్తూ కూర్చోదు. నాటి నుంచి నేటివరకూ స్త్రీల సమస్యల్లో మార్పులేకున్నా... పరిష్కార మార్గాల్లో మాత్రం... నవీన పద్ధతులు రూపుదిద్దుకుంటున్నాయి.

తెలివిగా తనకు తానై పరిష్కారాన్ని అన్వేషించే కాలం.

"కార్యేషు దాసీ... కరణేషు మంత్రీ,... రూపేచ లక్ష్మీః... క్షమయా ధరిత్రీ, భోజ్యేషు మాతా... శయనేషు వేశ్యా, షట్కర్మ యుక్తా... కులధర్మ పత్నీ..." అన్న సూక్తిని వల్లించడం కాదు... మనసా, వాచా, కర్మణా... ఆచరించాలన్న అభీష్టంతో, తన స్థానం పురుషుని ప్రక్కన కాదు. అర్ధాంగి, సగభాగం, అంటే అతని మనసులో కూడ 'మరొకరికి స్థానం ఉండకూడదన్న ఆలోచనతో అన్నీ తానై ఏడ్పులతో నిట్టూర్పులతో కాక, మాటలతో... చేతలతో... అందమైన అబద్ధాల అల్లికలతో... నొప్పించక, తానొవ్వక, అన్నట్లుగా మార్పుకు మార్గం సుగమం చేస్తుంది.

ఆమెలో అంతర్మథనం ప్రారంభమైంది.

మస్తిష్కంలో ఓ మెరుపు తళుక్కున మెరిసింది.

ఓ చక్కని మాస్టర్ ప్లాన్ రూపుదిద్దుకుంది.

ఎప్పటిలా అర్ధరాత్రి ఇంటికి వచ్చిన భర్తకు అష్టోత్తాలూ, శతసహస్ర నామార్చనలూ వినరాలేదు.

అలకలూ... కోపతాపాలూ స్వాగతించలేదు సరికదా... మోములో దరహాసం తొంగి చూస్తుండగా సంతోషంగా పలకరించిన భార్యను చూసి, 'దీని భావమేమి తిరుమలేశా' అన్న క్వశ్చన్‌మార్క్ ఫేస్‌తో నిలచిపోయాడతను.

"అరే! అలా నిలబడి పోయారేం. ఓహ్! ఇంతసేపు మెలకువగా ఉన్నాననా?

మా మధూ వచ్చాడండీ. మా మధూ అంటే మీకు తెలియదు కదూ? నా చిన్ననాటి స్నేహితుడు. ఇద్దరం కలిసి స్కూలు ఎగ్గొట్టి... పొలాలంట... చేలగట్లంట... బలే తిరిగే వాళ్ళం... చాల రోజుల తరువాత కలిసేం కదూ? అబ్బ! గంటలు నిమిషాల్లా గడచిపోయాయి. ఇప్పుడే 'జస్ట్ టెన్ మినిట్స్' ఐంది అతను వెళ్ళి. ఇక ఇక్కడే ఉంటాడంట. ఈ వూరికి ట్రాన్స్‌ఫరై వచ్చాడండీ ఇక హాయిగా తిరగొచ్చు." అంటూ ఆనందంగా చెప్పే ఆమె వంక వింతగా చూసి... తృప్తిగా నిట్టూర్చి, తెలియని ఆ అపరిచితునికి మనసులోనే కృతజ్ఞతలు చెప్పుకొని, ఆ రాత్రికి వసంతాన్ని బెడ్‌రూంలోకి ఆహ్వానించి పరవశించి పోయాడతను.

రాను రాను ఆమెలో మార్పు గమనించాడు. ముందుకంటే అలంకరణలో శ్రద్ధ ఎక్కువైంది. మాటల గలగలలు మాయమై..." మౌనం ఆమె నేస్తం ఐంది.

ఎప్పుడైనా ఆమె పెదవి విప్పినా... ఆ పరాయి వ్యక్తిని గూర్చిన అభినందన పరంపరలే...

అతనిలో ఆమె ప్రవర్తనపట్ల అనుమానం మొదలైంది.

ఆ అనుమానం కాస్తా పెనుభూతమై అతని అణువణువూ దహించసాగింది.

అప్పటిలా తనకోసం ఎదురుచూడదు. సరికదా... క్రమంగా అతనిపట్ల ఆమెలో ప్రేమ... ఆత్మీయత అనురాగం కరువై... లైఫ్ డల్‌గా అనిపించసాగిందతనికి.

ఓ థ్రిల్ లేదు... పాడూ లేదు..

ఏంటో అంతా యాంత్రికం...

ఆమె నిర్లక్ష్యం అతని మనసును నలిపేస్తుంది. ఆమె మౌనం అతని గుండెల్ని పిండేస్తుంది.

గతంలోని అలకలూ... కోపతాపాలూ... అతని కనులముందు మెదలి, ఆమె ఆప్యాయతకోసం అతని మనసు ఆక్రోశించసాగింది.

నిదురరాదు... నిలువలేడు... ఐనా... ఆమె కదేమీ పట్టినట్లే లేదు.

ఆటలో కూర్చున్నా... ఆకుల్లో భార్య ముఖం తొంగి చూస్తుంటే... చిరాకు... పరాకు... ఎక్కువై మనసురాక... మనలేక... మధ్యలోనే వచ్చేయడం తీరా ఇంటికొచ్చి చూస్తే ఏముంది? తలుపుకు ఓ పెద్ద తాళం కప్పవేలాడుతూ వెక్కిరిస్తుంటే ఉసూరోమంటూ... ఒంటరిగా... ఇంటిముందు కూర్చుని... చుక్కలు లెక్కిస్తూ...

కనురెప్పల వాకిట..

ఆశల ముగ్గులను పరచి

కోర్కెల దీపాలను వెలిగించి

ఎదురు చూడటం అతని వంతైతే...

తీరికగా వచ్చినామె... ఓ సంజాయిషీ ఐనా చెప్పదు సరికదా... మాపుల్లో చెప్పలేనంత నిర్లక్ష్యం...

అది చూస్తున్న అతనిలో ఉక్రోషం... అసహనం ఉప్పెనలా దుముకుతుంటే...

ఆమెను నిలదీసి ఎన్నెన్నో అడగాలని వున్నా... ఏమీ చేయలేక... తనలో తానే కుమిలి పోతున్న అతనిని చూసి...

పెల్లికి చెలగాటం... ఎలుకకు ప్రాణ సంకట మన్నట్లుగా ఆమెలో వెల్లివిరిసే ఆనందాల హేల.

ఇలా ఎంతకాలం...? అతనిలో ఎన్నెన్నో సందేహాలు.

ఆమె మనసు విరిగి... కొత్త మోజులో పడి... తన బతుకులో నిప్పులు పోయకముందే...ఆమెను తనవైపుకు తిప్పుకోవాలన్న తహతహతో... ఆమెలో మార్పు తీసుకురావాలన్న దృఢ సంకల్పంతో... నెమ్మది... నెమ్మదిగా... చెడు స్నేహాలకూ... పేకాటలకూ దూరమై... ఆమెకు మరింత చేరువై...

ఎలాగైతేనేం చేజారి పోతున్న తన ప్రియ బాంధవిని చేజిక్కించుకో గలిగేనన్న ఆనందం అతనిలో... మధూ అనే స్నేహితుడు లేకున్నా... ఆ వంకతో అతనికి సరైన గుణపాఠం చెప్పి... దారి తప్పిపోతున్న జీవన సహచరుని... మంచి దారికి మళ్ళించగలిగేనన్న తృప్తి ఆమెలో...

అలా అలా... ఇద్దరూ... ఒకరికి... ఒకరు దగ్గరై... పోగొట్టుకున్న జీవన మాధుర్యాన్ని... తిరిగి స్వంతం చేసుకొని... హాయి... హాయిగా... జాలీ... జాలీగా...

నౌ దెయిర్ లైఫ్ ఈజ్ ఎ రియల్ హెవెన్ ఆన్ ఎర్త్. *



## రైల్వేస్టేషన్

"ఊరి చివరకంటే ఊళ్లోనే రైల్వేస్టేషన్ కడితే బాగుంటుంది కదా!" అడిగాడు రైల్వేమంత్రి ఆఫీసర్‌ని.

"మొదట మేమూ అలాగే అనుకున్నాం సర్! కానీ రైల్వేస్టేషన్ పట్టాలదగ్గర కడితేనే బాగుంటుందని..." నసిగాడు ఆఫీసర్.

—జోకర్ (హైదరాబాద్)

## రాజమాత పాఠకులకు భగవద్గీత బహుమతి
## 4వ వారం విజేతలు.

ఈ వారం ఆల్ కరెక్ట్‌గా ఎవరూ రాయలేదు.

సొల్యూషన్: 1.7 భారతదేశం, 2.8 ముక్తికి సిద్ధమైన వారు, 3.9 కాలనేమి.

గమనిక: నాల్గవ వారం బదులు అయిదవ వారం వివరాలు క్రితం వారం ఇవ్వడం జరిగింది. పాఠకులు గమనించగోర్తాము.

(ఆరవ వారం విజేతల వివరాలు వచ్చేవారం)